
2లో

## ప్రజలకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను.. డాక్టర్ పి సంజీవరెడ్డి




శనివారం 20 డిసెంబర్ 2025 | పేజీలు : 10




3లో

### నేడే ఘనంగా శ్రీ లలితా పరమేశ్వరి దేవి శోభయాత్ర

దేవి ఉపాసకులు, సహస్రాధిక చండీయాగ నిర్వాహకులు, సోమయాజుల రవీంద్ర శర్మ

# ఆయుత చండీయాగానికి అందరూ ఆహ్వానితులే


3లో

## రైతులు వరి కోయిల్ తగలబెట్టడం వల్ల ఇబ్బందులపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలి...

- సీడ్ ఫాం పరిశ్రమల వల్ల రైతులకు నష్టమే జరుగుతుందంటున్నారు వరి కోసిన తర్వాత కొయ్యలు తగలబెట్టడంతో రైతులకు నష్టం

- పరి కోయలం తగలబెట్టడంతో భూసారం పొటాషియం భూ సంబంధిత ఇబ్బందులు ఉంటాయి

- వరి కోత తర్వాత రైతులకు వ్యవసాయ అధికారులు అవునా అవగాహన కల్పించకపోతే రైతులకు నష్టమని తెలుసుకోవాలి

# అత్యధిక సర్పంచ్ స్థానాల్లో నారాయణఖేడ్ నియోజకవర్గానికి రాష్ట్రంలో రెండవ స్థానం. సంక్షేమం ప్రజల బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి పై నమ్మకం తోనే అత్యధిక స్థానాలలో విజయం. డాక్టర్ పి సంజీవరెడ్డి.



## ప్రతిపక్ష సర్పంచులకు కూడా పూర్తి సహకారం

## ప్రజలకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను :

**కల్హేర్ 19 డిసెంబర్. ప్రజా జ్యోతి**
మూడవ విడతగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 166 సర్పంచ్ స్థానాలు గెలుచుకుని రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిందని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు.

శుక్రవారం ఖేడ్‌లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొత్తం 223 గ్రామ పంచాయతీలు ఉండగా, కాంగ్రెస్ పార్టీ 166, బీఆర్ఎస్ 52, బీజేపీ 4 స్థానాల్లో గెలుపొందాయని వివరించారు.

గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి దివాలా తీయించారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదాయ వనరులు సమకూర్చుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని చెప్పారు.

అనేక చోట్ల బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుమ్మక్కై కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ఓడించాయని, లేకపోతే 200కు పైగా స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించేదని వ్యాఖ్యానించారు. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త ఇదే ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, ఇప్పటికే 3,500 ఇళ్లకు మంజూరు లభించిందని, త్వరలో మరో 3,500 ఇళ్ల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. గత రెండేళ్లుగా ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల పాలన కారణంగా గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, నిధులు నిలిచిపోయాయని అన్నారు. అయితే కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తమ సొంత ఖర్చులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. నూతనంగా గెలిచిన కాంగ్రేసేతర పార్టీల సర్పంచులు కూడా గ్రామాభివృద్ధికి పాటుపడాలని, ప్రతిపక్ష పార్టీల సర్పంచులకు కూడా తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా నల్లవాగు ప్రాజెక్టు నుంచి వరి సాగుకు నీరు విడుదల చేయలేకపోయామని, త్వరలో కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, నాయకులు పండరి రెడ్డి, తాహెర్, రాజు, షారుఖ్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20న సంగారెడ్డి, ఖేడ్ లలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా

**నారాయణఖేడ్,డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**
సంగారెడ్డి జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కొరకు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ )లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళా డిసెంబర్ 20న నిర్వహించనున్నట్లు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అధికారి అమృత శ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ..ఈ మేళా



సంగారెడ్డిలో కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో, నారాయణఖేడ్ లో శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్ నందు ఉదయం 10.00 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఆహార పరీక్షల వాహనం కూడ ఏర్పాటు చేశాము అన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సంగారెడ్డి మరియు నారాయణఖేడ్ ఆహార వ్యాపార నిర్వాహకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు.మరిన్ని వివరాలకు నంబర్లకు సంప్రదించగలరు అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధికి ప్రతిఫలం రాష్ట్రంలో రెండో స్థానంలో ఖేడ్ సర్పంచులు గెలుపు

### ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి..



**నారాయణఖేడ్ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి**
)కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధికి ప్రతిఫలం రాష్ట్రంలో రెండో స్థానంలో ఖేడ్ సర్పంచులు గెలుపు పార్టీకి నూతన ఉత్తేజం తెచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ పపట్లోళ్ల సంజీవరెడ్డితెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోనే నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సర్పంచులు రెండో స్థానంలో నారాయణఖేడ్ లో గెలిచారని స్థానిక ఎమ్మెల్యేడాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూడా మూడు విడుతల కూడా ఎన్నడు లేనివిధంగా అధిక సంఖ్యలో సర్పంచులు గెలిచారని, ముఖ్యమంత్రి పరిపాలన రెండు సంవత్సరాలు అభివృద్ధి, అన్ని సంక్షేమంలో దూసుకుపోయి ప్రతి ఫలితం అట్టడుగు వారగాల వారికి అందించడం జరిగిందని, ప్రజలు కాంగ్రెస్ పక్షాన్ని ఎక్కువ మగ్గుచూపుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెంది ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా కాలయాపన చేస్తూ, నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి కోట్ల అప్పులు చేయడం జరిగిందన్నారు. బడ్జెట్ తగ్గించుకుంటూ అప్పులు తెంపుకుంటూ సంక్షేమ పథకాలు కొనసాగించడం జరిగిందన్నారు. రైతులకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెసు లక్ష్యం అన్నారు. రైతు భరోసా, రైతులకు రుణమాఫీ అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇవ్వడం జరిగిందని, కొన్ని పూర్తి అయినప్పటికీ కొన్ని నిర్మాణ దశలో కొనసాగుతున్నయ్ అన్నారు. మళ్లీ కూడా నియోజకవర్గానికి 3500 ఇండ్లు త్వరలోనే వస్తునయని అన్నారు. 10 సంవత్సరాలు లేని రేషన్ కార్డును ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేవ అన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, 500 గ్యాస్ సిలిండర్లు డాక్రా మహిళలకు పావుల వడ్డీ రుణం మాఫీ చేయడంతో పాటు లక్ష నుంచి రెండు లక్షలకు రుణం పెంచడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి పది లక్షల పెంచడం జరిగిందని, ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీఎఫ్ నిధులు మంజూరు అయ్యాయని, తండాలకు కూడా రోడ్లు వేయడం జరుగుతుందన్నారు.

# రైతులు వరి కోయిల్ తగలబెట్టడం వల్ల ఇబ్బందులపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలి...

- సీడ్ ఫాం పరిశ్రమల వల్ల రైతులకు నష్టమే జరుగుతుందంటున్నారు
- వరి కోసిన తర్వాత కొయ్యలు తగలబెట్టడంతో రైతులకు నష్టం
- పరి కోయలం తగలబెట్టడంతో భూసారం పొటాషియం భూ సంబంధిత ఇబ్బందులు ఉంటాయి
- వరి కోత తర్వాత రైతులకు వ్యవసాయ అధికారులు అవునా అవగాహన కల్పించకపోతే రైతులకు నష్టమని తెలుసుకోవాలి

**మనోహరాబాద్, డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి)**
మెదక్ జిల్లా మనోహర మండలంలో రైతులకు అవగాహన నిర్వహించాలి వ్యవసాయం పట్ల అవగాహన లేక రైతులు పొలంలో వరి కోత తర్వాత వరి కోయ్యలను తగలబెట్టి. భూసారని తగ్గిస్తూ పొటాషియం నైట్రోజన్ భూముల లేకుండా రైతులు చేస్తుంటే రైతులకు అవగాహన ఇయాల్సిన వ్యవసాయ నిమ్మకు నేనే తినటం వ్యవహరిస్తున్నారు. పరికోత తర్వాత జిలుగు, జనము వరి పొలాల్లో అలికి భూసారం పెంచుకోవాలి సేంద్రీయ పద్ధతిలో భూ వ్యవసాయం చేయాలని రైతులకు సూచనలు చేయాలి. అలాంటి వ్యవసాయ అధికారులు ఎలాంటి అవగాహన ఇవ్వకపోవడంతో రైతులకు తెలియకుండా పొలంలో జరిగే వాటిని పరిశీలించకపోవడం సూచన ఏమని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతులకు అవగాహన ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఈ భూమిలో ఏ పంట పండుతదో అవగాహన ఎందుకు ఇవ్వడం లేదని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. సీడ్ ఫామ్ లతో సేంద్రీయ వ్యవసాయం దెబ్బతింటుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.



## ఆయుత చండీయాగానికి అందరూ ఆహ్వానితులే

**నేడే ఘనంగా శ్రీ లలితా పరమేశ్వరి దేవి శోభయాత్ర**

**దేవి ఉపాసకులు, సహస్రాదిక చండీయాగ నిర్వాహకులు, సోమయాజుల రవీంద్ర శర్మ**

**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 19** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ లలితా సేవా సమితి ఆధ్వర్యంలో, ఆలయ నిర్వాహకులు సోమయాజుల రవీంద్ర శర్మ నేతృత్వంలో డిసెంబర్ 22 నుంచి 26 వరకు ఐదు రోజుల పాటు ఆయుధ చండీయాగం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మహాయాగం ప్రారంభోత్సవంగా డిసెంబర్ 20న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు తూప్రాన్ పట్టణంలో ఘనంగా శోభయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శోభయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయుత చండీయాగం సందర్భంగా నిర్వహించే పూజలు, హోమాలు భక్తులకు శాంతి, శ్రేయస్సు, ఐశ్వర్యాలను ప్రసాదిస్తాయని పేర్కొన్నారు. ఐదు రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులందరూ ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సోమయాజుల రవీంద్ర శర్మ కోరారు. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు

## ప్రిన్సిపాల్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం

**అల్లాదుర్గం డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**ప్రభుత్వ జూనియర్ కళాశాల అల్లాదుర్గంలో శుక్రవారం నాడు మధ్యాహ్న భోజనం ప్రిన్సిపాల్ సహకారంతో స్వచ్ఛందంగా విద్యార్థుల కొరకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ మధ్యాహ్న భోజన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కె సత్తయ్య తన వచ్చిన మొదటి నెల వేతనాన్ని స్వచ్ఛందంగా పేద విద్యార్థుల కోసం 97,770 రూపాయలు మధ్యాహ్నం భోజనాన్ని అందించడానికి అందజేశారు. ఈ కార్యక్రమానికి నడిపించుట తన వంతు సాయంగా అధ్యాపకులు శ్యామరావు 5000, స్థానిక అధికార, అనదికరా సభ్యులు సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులు రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవడం వలన ఉదయము ఉపవాసము వచ్చి సరియైన విద్యను పొందటం లేదని గ్రహించడం జరిగిందన్నారు. విద్యార్థులు కడుపునిండా భోజనం తింటేనే చదువుకున్న విద్య అవగాహన అవుతుందని తెలిపారు. అందుకు తన వంతుగా మధ్యాహ్న భోజనం విద్యార్థుల కొరకు అధ్యాపకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వంట వండటానికి కార్యాలయ సిబ్బంది హేమలత ముందుకు వచ్చారు. గత మాసంలో ప్రారంభించిన రాగి జావా ఉపహార కార్యక్రమం విద్యార్థుల కోసం కొనసాగిస్తున్నారు..ఈ కార్యక్రమల నిర్వహణ కు సహకారం అందిస్తున్న స్థానిక అధికార, అనాదికరులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తుకారాం, శ్యామ్ రావు, రవికుమార్, రవీందర్, నరసింహారెడ్డి, ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

